వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం



అమరాపురంలో మాట్లాడుతున్న మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



అమరాపురంలో పార్టీలో చేరిన యువకులు

- ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, పరిశీలకులు మల్లు ప్రసాద్‌రెడ్డి

అమరాపురం: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి మడకశిర నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దామని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. ఎలాంటి అవినీతి, దళారుల బెడద లేకుండా వలంటీర్లతో కుల, మత బేధం లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా వున్నారంటే అది కేవలం జగనన్నే అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండల కేంద్రానికి చెందిన యువకులు ఈరలక్కప్ప సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వాగేష్, రవిశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి హెచ్‌బీ.నరసేగౌడ్, రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు, రాష్ట్ర కార్యదర్శి రంగేగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ.శివకుమార్, ఎంపీపీ ఈరన్న, రొళ్ల ఎంపీపీ కవిత, వైస్. ఎంపీపీలు కృష్ణమూర్తి, లలితమ్మ, జెడ్పీటీసీలు స్వారక్క, అనంతరాజు, నాయకులు డాక్టర్ శివప్రసాద్, విజయరంగేగౌడ్, పీఆర్.మూర్తి, రంజిత్ కుమార్, సదానందగౌడ, నాగభూషణ్, కో ఆప్షన్ సభ్యుడు రసూల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో వైఎస్సార్‌సీపీ విజయం

గుడిబండ: సమష్టి కృషితో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ ఆవరణలో 'మేము సిద్ధం- మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలిచ్చి అమలు చేయని చంద్రబాబు, మరోమారు మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ కోరారు. క్షేత్ర స్థాయిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు కష్టపడి పని చేయాలని మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మడకశిరలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగర వేయాలని మడకశిర పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి నాయకులను, కార్యకర్తలను కోరారు. హెచ్‌ఆర్ హట్టికి చెందిన మంజునాథ్ టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు రవిశంకర్ రెడ్డి, రంగేగౌడ్, జీబీ శివకుమార్, కాంతరాజు, జెడ్పీటీసీ సభ్యులు భూతరాజు, అనంతరాజు, మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్, రొళ్ల ఎంపీపీ కవిత తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం



పెనుకొండలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న మహిళలు



చెత్త తరలింపు వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్

పెనుకొండ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇతర అనగారిన వర్గాలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మడకశిర రోడ్డులో ఉన్న ఫంక్షన్ హాల్‌లో శనివారం 250 మంది మహిళలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తుంటే ఓర్వలేని టీడీపీ ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. బీజేపీ, జనసేనతో పొత్తు పెట్టుకుని ప్రజల జీవితాలను నాశనం చేసేందుకు సిద్ధమైందన్నారు. జనసేన నేత పవన్‌కళ్యాణ్ విశ్వసనీయతను పక్కన పెట్టి తన పార్టీని టీడీపీకి అప్పగించి చంద్రబాబు వద్ద మోకరిల్లాడన్నారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ చంద్రబాబు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. ఇతర రాష్ట్రాలో చేపట్టిన ఈ పథకాలను కాపీ కొడుతున్నారన్నారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడానికి మహిళలు సిద్ధమా అంటూ మంత్రి నినదించారు. ఇందుకోసం తాము సిద్ధమేనని మహిళలు చేతులు ఎత్తి మద్దతు తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్న ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. జెడ్పీటీసీ గుట్బూరు శ్రీరాములు, ఎంపీపీ గీత, వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు నాగలూరు బాబు, బోయ నరసింహ, ముఖ్యనాయకులు రామ్మోహన్‌రెడ్డి, జయశంకరరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునిల్, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, కౌన్సిలర్లు సుధాకరరెడ్డి, రఘునాథరెడ్డి, సద్దాం, శేషాద్రి, రామాంజనేయులు, భాస్కర్‌నాయక్, గుట్బూరు ఆంజనేయులు, శ్యాపురం లక్ష్మీనారాయణ, కొండల రాయుడు, రాము, నేమతుల్లా, ముహీబా, ఫరీద్, యాసిన్, గోపాలరెడ్డి, రేపటి గణేస్, బోయ బాబు, శ్రీరాములు, మురళి, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండల పర్యటనకు వచ్చిన మంత్రి ఉషశ్రీ చరణ్ సమక్షంలో శనివారం దాదాపు 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి వీరికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, వైఎస్సార్‌సీపీలో చేరినట్లు పార్టీలో చేరిన వారు తెలిపారు. మండల కన్వీనర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని కాపాడాలి..

పెనుకొండ: పారిశుధ్యాన్ని కాపాడాలని మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. క్లాప్‌లో భాగంగా పట్టణానికి చెత్త తరలింపు కోసం మంజూరు చేసిన 7 వాహనాలను శనివారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వచ్ఛతను కాపాడేందుకు నూతనంగా చెత్త తరలింపు వాహనాలను మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, కన్వీనర్ బోయ నరసింహ, కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, సుధాకరరెడ్డి, తయూబ్, శేషాద్రి, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

పెనుకొండ: మండలంలోని రాంపురం పంచాయతీ కొండంపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు శనివారం రాత్రి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అశ్వర్థ నారాయణరెడ్డి, రామకృష్ణ, విజయ్‌కుమార్ నాయక్, బి.రామకృష్ణ, పరమేశ్వర్, చిరంజీవి, రవి తదితరులు ఉన్నారు.

బీసీల అభ్యున్నతికి జగనన్న పెద్దపీట

పరిగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటూ బీసీల అభ్యున్నతికి పాటుపడ్డారని మంత్రి, పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ తెలిపారు. శనివారం మండలంలోని పైడేటి వద్ద ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కురుబ కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జగనన్న ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యత కల్పించిందన్నారు. సామాన్యుల ప్రభుత్వానికి, పెత్తందార్ల పెద్దలకు త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల సాక్షిగా మనమంతా టీడీపీకి బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సవిత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

2025 నాటికి మెడికల్ కళాశాల పూర్తి

పెనుకొండ: 2025 జనవరికి మెడికల్ కళాశాల పనులు పూర్తయిన అనంతరం అడ్మిషన్లు ప్రారంభించడం జరుగుతుందని మెడికల్ కళాశాల ఇంజినీర్లు మంత్రి ఉషశ్రీచరణ్‌కి వివరించారు. పట్టణంలో జరుగుతున్న మెడికల్ కళాశాల పనులను మంత్రి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈఈ మాట్లాడుతూ 2025 నాటికి మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తి అవుతాయన్నారు. నాయకులు బోయ నరసింహ, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు సుధాకరరెడ్డి, రఘునాథరెడ్డి, గుట్బూరు ఆంజనేయులు, తయూబ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాఠశాల విద్యాశాఖలో విలీనంపై హర్షం



సంబరాలు చేసుకున్న ఏపీ మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు

హిందూపురం టౌన్: ఏపీ మోడల్ స్కూల్‌లో పని చేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులను, సిబ్బందిని పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని సీ ర్లోపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు ఇక నుంచి 010 పద్దు ద్వారా ట్రెజరీ నుంచి జీతాలు చెల్లించనుండడంపై హర్షం వెల్లిబుచ్చారు. వారు మాట్లాడుతూ ఈ ఉత్తర్వుల ద్వారా ఏపీ మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయుల ఎన్నో ఏళ్ల కలనే రవేరిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం ప్రారంభం



ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

లేపాక్షి: మండలంలోని కంచిసముద్రం గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను శనివారం జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తీసుకు రావాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలనలో భాగంగా గ్రామ సచివాలయాలను తీసుకు వచ్చారన్నారు. రూ.43.60 లక్షల నిధులతో గ్రామ సచివాలయం, రూ. 23.94 లక్షలతో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, రూ. 20.80 లక్షల నిధులతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను నిర్మించామన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు చలపతి, నారాయణస్వామి, శ్యాంప్రసాదరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాలప్ప, ఆనంద్, వెంకటేష్, నాగరాజురెడ్డి, నాగభూషణ, ఇర్ఫాన్, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామికి నిప్పు

పరిగి: మండలంలోని గొరవనహళ్లిలో సంజీవరాయప్ప అలియాస్ ప్రభుకు చెందిన గడ్డివామికి శనివారం వేకువజామున గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. దాదాపు మూడు ట్రాక్టర్ లోడ్ల గడ్డి కాలి బూడిదైనట్లు బాధితుడు తెలిపాడు. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

తాగునీటి సమస్య పరిష్కారం

మడకశిరరూరల్: ఆర్ అనంతపురం పంచాయతీ ప్రజలు వేసవిలో తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టామని శనివారం సర్పంచ్ అంజినమ్మ తెలిపారు. ఆర్ అనంతపురం, రేకులకుంట గ్రామాల్లో జేజేఎం నిధులతో ఇంటింటికీ కొళాయి సౌకర్యం కల్పించడానికి పైపులైన్ వేస్తున్నామన్నారు. త్వరితగతిన పైపులైన్ పనులు పూర్తి చేసి తాగునీటిని సరఫరా చేస్తామన్నారు.

వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటా

- ప్రజలు అవకాశం ఇస్తే సేవకుడిగా పని చేస్తా
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప



మాట్లాడుతున్న ఈరలక్కప్ప

మడకశిర: తనకు మడకశిర అసెంబ్లీ స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని వైఎస్సార్‌సీపీ మడకశిర అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. ఆయన శుక్రవారం సాక్షితో మాట్లాడుతూ తనకు టికెట్ రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కడు పేదరికంలో ఉన్న తనకు టికెట్ ఇవ్వడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే సాధ్యమైందని, ఇదే నిజమైన సామాజిక న్యాయమన్నారు. తనకు టికెట్ రావడానికి సహకరించిన పార్టీ పెద్దలు, నియోజక వర్గంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ విజయం పని చేస్తానన్నారు. మడకశిరలో గెలిచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కానుకగా అందిస్తామన్నారు. తనను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. దీంతో పార్టీ శ్రేణులకు అండగా ఉంటానన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులకు కృష్ణా జాలలను తీసుకువచ్చి రైతులను ఆదుకుంటానని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని, నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించాలని కోరారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు

హిందూపురం: ఆత్మత్యాగంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని సాధించిన అమర వీరుడు పొట్టిశ్రీరాములను ప్రజలు మరవలేరని హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అగళి: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో శనివారం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.జాఫర్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హిందూపురం టౌన్: స్థానిక ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చిన్నమార్కెట్ సర్కిల్‌లోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదల సొంతింటి కల జగన్‌తోనే సాకారం



పేదలకు ఇంటిపట్టాలు అందిస్తున్న దృశ్యం

హిందూపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల సొంతింటి కల సాకారమవుతుందని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఉదయం అర్హులైన 2వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని పలు వార్డుల్లో పేద ప్రజల కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి టీఎస్ దీపిక కృషితో కొత్తగా 2 వేల మంది పేద ప్రజలకు ఇంటి పట్టాలను మంజూరు చేశారు. వివిధ వార్డుల్లో లబ్ధిదారులకు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పట్టాలు పంపిణీ చేశామన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీఎస్ దీపిక, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మ గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగేంద్రబాబు, రోషన్, అయూబ్, వార్డు ఇన్‌చార్జి మల్లికా భాను, టౌన్ క్లస్టర్ కన్వీనర్ బాను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ స్వచ్ఛమైన తాగునీరు అందిచాలన్న లక్ష్యంతో వైఎస్ఆర్ సుజల వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద కౌన్సిలర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సుజల పథకం ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డితో కలసి వారు ప్రారంభించారు. కౌన్సిలర్ గిరి, జేసీఎస్ కన్వీనర్ శివశంకర్‌రెడ్డి, నాయకులు నవీన్, ఆదినారాయణ, రామకృష్ణారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిన్నంటిన వైఎస్సార్‌సీపీ నేతల సంబరాలు



మడకశిర: వైఎస్సార్ విగ్రహం వద్ద టపాసులు కాల్చుతున్న దృశ్యం



హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఆఫీసు వద్ద సంబరాలు జరుపుకుంటున్న నాయకులు కార్యకర్తలు

హిందూపురం: హిందూపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజవర్గ అభ్యర్థి టీఎస్ దీపిక పార్టీ ఆఫీసు వద్ద సంబరాలు మిన్నంటాయి. సీఎం జగన్ హిందూపురం నియోజకవర్గ అభ్యర్థిగా దీపికను ప్రకటించడంతో నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో పార్టీనాయకులు, కార్యకర్తలు ఆఫీసు వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాత్రి స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీఎస్ దీపికను పార్టీ అధిష్టానం ప్రకటించడం పట్ల మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శనివారం మండలంలోని సోమఘట్టలో ఉన్న మధుగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీపిక గెలవాలని 501 కొబ్బరికాయలు సమర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి, ఎంపీపీ పురుషోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: పట్టణంలో శనివారం మడకశిర అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఈరలక్కప్ప పేరును పార్టీ హైకమాండ్ అధికారికంగా ప్రకటించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్ సర్కిల్‌కు చేరుకుని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేకాకుండా బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈరలక్కప్పను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. నిరుపేద అయిన ఈరలక్కప్పకు టికెట్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, స్థానిక నాయకులు బాలక్రిష్టారెడ్డి, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈరలక్కప్పను ప్రకటించడంతో మండల కేంద్రంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో మడకశిర కోటపై వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరేస్తామని పేర్కొన్నారు.

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం



శివాలయం వీధిలో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ నాసిరాబేగం ఆధ్వర్యంలో త్యాగరాజనగర్‌లోని శివాలయం వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి హిందూపురంలోని పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం అన్నివార్డులో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపాదికన చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలో శివాలయం వీధిలో రూ.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించామన్నారు. బాలకృష్ణ సినిమాలకు తప్ప ప్రజా సేవకు పనికిరారన్నారు. అందుకు వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పి హైదరాబాద్‌కు పరిమితం చేయడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎస్ దీపిక, పార్లమెంట్ అభ్యర్థి బి.శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ, కౌన్సిలర్లు ముస్తక్, పార్టీనాయకులు మహేష్, షఫీ, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి పాల్గొన్నారు.

రాజీతో రాజమార్గం



లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సివిల్ జడ్జి శ్రీధర్

హిందూపురం: రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ సూచించారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు.అనంతరం వరు 124 కేసులను పరిష్కరించారు. ఇందులో కక్షిదారులకు రూ.65,44,500 పరిహారం అందింపజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, లోక్ అదాలత్ సభ్యులు సిద్ధూ, కళావతి, పార్వతి, ఏజీపీ శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సుదర్శన్ నాగరాజు రెడ్డి, కేశవరెడ్డి, రఘునాథరెడ్డి, ఈశ్వరప్ప, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

108 కేసుల పరిష్కారం



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి అశోక్‌కుమార్

మడకశిరరూరల్: స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో జూనియర్ సివిల్ జడ్జి ఆర్. అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 108 కేసులను పరిష్కారించారు. తొలుత జడ్జి మాట్లాడుతూ కక్షిదారులు కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరగకుండా సత్వరమే కక్షిదారులకు న్యాయం అందించడానికి జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడానికి రాజీమార్గమే రాజమార్గమన్నారు. అనంతరం లోక్‌అదాలత్‌లో 7 బ్యాంకు కేసులు పరిష్కరించి రూ.9,80,000 బ్యాంకులకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. 17 క్రిమినల్ కేసులను పరిష్కరించి రూ.46,000 జరిమానా విధించారు. 55 ఎస్‌టీసీ కేసులను పరిష్కరించి రూ.31,800 జరిమానా, 27 ఎక్సైజ్ కేసులను పరిష్కరించి రూ.1,00,345 జరిమానా విధించారు. అలాగే ఎస్‌బిఏసీటీ కేసులు పరిష్కరించి రూ,5 లక్షలు లబ్ధి చేకుర్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.6 కోట్లతో పట్టణాభివృద్ధి

పావగడ: పట్టణాభివృద్ధికి రూ.6 కోట్ల నిధులను వినియోగించనున్నట్లు మధుగిరి ఏసీ గోటూరు శివప్ప ప్రకటించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 2024-25కు సంబంధించిన బడ్జెట్ సమావేశాల్లో రూ.6 కోట్ల మిగులు బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఏసీ మాట్లాడుతూ పట్టణంలోని 23 వార్డుల్లో విశేష నామ ఫలకాల ఏర్పాటుకు రూ.5 లక్షలు వినియోగిస్తామన్నారు. శిథిలావస్థకు చేరుకున్న మున్సిపల్ దుకాణాల జీర్ణోద్ధరణకు రూ.50 లక్షలు, తాగునీటి వినియోగానికి రూ.80 లక్షలు రిజర్వ్ చేశామన్నారు. పట్టణంలో పచ్చదనం అభివృద్ధి తదితర కార్యక్రమాలకు రూ.6 కోట్ల నిధులను వినియోగిస్తామన్నారు. ముఖ్యాధికారి షంషద్దుహ, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు వేలు రాజు, గంగమ్మ, రామాంజినప్ప, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉద్యాన పంటల సాగుతో ఆర్థికాభివృద్ధి

మడకశిరరూరల్: బోరు బావుల కింద ఉద్యాన పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ తెలిపారు. ప్రభుత్వ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం జీవీ పాళ్యం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్యం, ఉద్యాన పంటల సాగు, ఉచిత పశువైద్య శిబిరం తదితర వాటిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ కళావతమ్మ, అధ్యాపకురాలు మౌనిక, సిబ్బంది, పీడీ రాజేష్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీ నియామకం

చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ మండల అనుబంధ కమిటీలను నియమించినట్లు నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్ దీపిక అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న పలువురిని వివిధ పదవుల్లో నియమించామన్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా కదిరప్ప, యువజన విభాగం మండల అధ్యక్షుడిగా సునీల్‌రెడ్డి, మైనారిటీ అధ్యక్షుడిగా నయీముల్లా, బీసీ సెల్ అధ్యక్షుడిగా సి. రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా దివ్యను పార్టీ అదిష్టానం నియమించినట్టు ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో పాటు దీపికకు కృజ్ఞతలు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

మడకశిరూరల్: మణూరులో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన నరసింహమూర్తి (33) కార్పెంటర్‌గా పని చేసేవాడు. అప్పులు ఎక్కువ కావడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈక్రమంలో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గోరంట్ల: అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న గంగంపల్లికి చెందిన పెద్ద కుళ్లాయప్పను శనివారం సాయంత్రం నల్లన్నపల్లి సమీపంలో అరెస్టు చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. అతడి నుంచి 420 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.